## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం 189

## సంఘము తన్ను తాను దేవుని యొక్క శక్తి లోనికి లేపుకొనవలసి యున్నది

### (The Church has to lift itself in the power of God-189)

పరి.మార్కు11:22-26,"అందుకు యేసు వారితో ఇట్లనెను - మీరు దేవుని యందు విశ్వాస ముంచండి. ఎవడైనను ఈ కొండను చూసి - నీవు ఎత్తబడి సముద్రములో పడవేయ బడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను . అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను . మీరు ఒకని మీద విరోధమేమైనను కలిగియున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించండి. అప్పుడు పరలోక మందున మీ తండ్రియు మీ పాపములు క్షమించును."

దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమి చెప్పుచున్నాడో వినండి.

ఇప్పుడు మీరు దీనిని గ్రహించాలని నేను కోరుచున్నాను. సంఘము తన్ను తాను దేవుని యొక్క శక్తి లోనికి లేపుకొన వలసియున్నది. ఎలా ? మనము ఇప్పుడు అంతమునకు చాలా సమీపములో యున్నాము, మరియు సంఘము ఇప్పుడు యున్న స్థితిలో, మనము ఇప్పుడు కొన్ని లోతైన విషయములను సంఘమునకు చెప్పి, నటించే విశ్వాసమును బయటకు రుద్దివేసి, ఏదో నిజమైన దానిలోనికి వెళ్ళాలి. చుడండి? అది తప్పక మీరు ఎరుగునట్లుగా ఒక దానిగా యుండవలసి యున్నది.

ఇప్పుడు, విశ్వాసము గురించి, ఒక వేరైన విశ్వాసము గురించి మేము మాట్లాడ గోరుచున్నాము. పరిపూర్ణ విశ్వాసము". అది ఒక గొప్ప కార్యమై యున్నది. ఇప్పుడు విశ్వాసమనగా, మనకు బైబిలులో చెప్పబడింది. "bd268వినుట వలన విశ్వాసము కలుగును" (రోమా . 10:17), ఇప్పుడు, విశ్వాసము లేకుండా నీవు రక్షించబడలేవు (ఎఫెసీ. 2:8-9). విశ్వాసమనగా అది ఏదో అక్కడ యున్నదని నీవు నమ్మవలెను. అది నిజముగా అక్కడ యున్నదని విశ్వాసము తప్ప , మరి ఏదియు దానిని ప్రకటించలేదు (హెబ్రీ 11:1-6).

ఇప్పుడు అలాగైతే విశ్వాసము పాపక్షమాపణ మీద ఆధారపడియున్నది (లేవి 19:17-18, మార్కు 11:25-26, మత్తయి 6:14-15) తరువాత, మనము చెప్పి యున్నట్లుగా, నిజముగా మన మధ్య అపొస్తలిక కాలములు కదులునట్లుగా, సంఘమును ఆ స్థానమునకు తెచ్చుటకు ప్రయత్నము చేద్దాము , దాని కొరకే మనమంతా ఆకలి గొనుచున్నాము. సరిగ్గా అది తిన్నగా ద్వారము నొద్ద యుంచబడి యున్నది. మనము దానిని చూస్తాము. కానీ మనము దానిలో ఎక్కువ చూడగోరు చున్నాము. అది ఎలాంటి ప్రవాహముగా యుండాలని మనము కోరుచున్నామనగా, అది మనకు సహాయముగా యుండాలి . మన నుండి అది ఇతరులకు ప్రవహించాలి.

గుర్తుంచుకోండి. యేసు ఎన్నడూ తన శక్తిని తన కొరకు వాడు కొనలేదు. ఆయన ఇతరుల కొరకు వాడాడు. దాని కొరకే అది పంపబడియున్నాది.

ఇప్పుడు , ఇప్పుడు, మొదటిలో శిష్యులు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగి యుండలేదని మనము చూస్తాము. వారు దానిని కలిగియుండలేదు. ఏలయనగా వారు క్రీస్తును కలిగియున్నారు, అయనతో నడిచియున్నారు, కానీ అటు తరువాత క్రీస్తు వారి లోపటయుండెను (కోలస్సి 1:26-27). కాబట్టి, అలాంటప్పుడు, పరిశుద్ధాత్ముడు లేకుండా, పరిపూర్ణ విశ్వాసమును కలిగి యుండుట కష్టము. అది దానిని తేవలిసియున్నది, అది దానిని చేస్తుంది. ఇప్పుడు, నీవంటావు . "శిష్యులు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగి యుండలేదా" "లేదు. ఏలయనగా మూర్చల వ్యాధి తో యున్న బాలుని లో నుండి దయ్యమును వారు బయటకు వెళ్లగొట్టుటకు ప్రయత్నించిరి, కానీ వారు దానిని చేయలేకపోయారు.

అతని తండ్రి యేసు వచ్చుట చూసి ఇలాగున అన్నాడు. " నా కుమారుని నీ శిష్యుల యొద్దకు తెచ్చాను. వారు అతనిని బాగుచేయలేక పోయారు". చూడండి? (మత్తయి 17:14-20) తరువాత శిష్యులు, "ఎందుచేత మేము అతనిని స్వస్థపర్చలేక పోయాము ? అని యేసును అడిగిరి. యేసు అన్నాడు. " మీ అల్ప విశ్వాసమును బట్టి, మీ అవిశ్వావమును బట్టి". అది నిజము . "అది మీ అవిశ్వాసమును బట్టి ..... " ఇప్పుడు, గుర్తుంచుకోండి, వారు శక్తిని కలిగియుండిరి. రోగులను స్వస్థపరచుట దయ్యములను వెళ్లగొట్టుటకు, మృతులను బ్రతికించుటకు, సరిగ్గా కొన్ని దినములకు ముందే, యేసు వారికీ శక్తిని ఇచ్చెను (లూకా 9:1-2. మత్తయి 10:1) వారు శక్తిని కలిగియుండిరి, శక్తిని వాడే విశ్వాసమును వారు కలిగియుండలేదు. అక్కడ సంఘము యున్నది, ఈ దినమున యున్న వధువు, పరిశుద్ధాత్ముడు శక్తితో ఇక్కడ యున్నాడు కాని దానిని కదిలించుటకు నీకు విశ్వాసము లేదు . నా భావమును మీరు చుడండి దానిని కదిలించుటకు విశ్వాసము అవసరము.

ఇక్కడ చేతితో నేను నింపిన మందు గుండుయున్నది. అది గాలిలో వెళ్లే అగ్ని భాణముతో ఏమి చేస్తుందో నాకు తెలుసు. వాక్యము వలె, అయితే నేను తప్పక తుపాకీని పేల్చవలసియున్నది. ఆ నిప్పు పౌడర్ లోనికి వెళ్ళవలసియున్నది. ఆ పౌడర్ శక్తిని కలిగియున్నది. కానీ దానిని మండించుటకు అగ్ని దానికి కావలసియున్నది. అదే కార్యము, పౌడర్ గుండెలో యున్నది, అయితే దానిని విశ్వాసముతో రాజబెట్టి విసిరివేయవలసియున్నది. అదే దానిని తీసుకొంటుంది, పరిపూర్ణ విశ్వాసము, ఇప్పుడు మనము కలిగియున్న పరిశుదాత్మ యొక్క శక్తిని వెలిగిస్తుంది. ఆయన మన మీదకు వచ్చినందున, గొప్ప కార్యములను చూచుటకు, రాజబెట్టె విశ్వాసము ... విశ్వాసము , దానిని నీకు హాజరు పర్చుతుంది.

ఆయన , మన ప్రభువైన యేసు క్రీస్తు, ఆయన శక్తితో విశ్వాసమును కలిగి యున్నాడు. ఆయన ఎలా చేశాడు. ఆయన అన్నాడు. " నా అంతట నేను ఏమియు చేయను ". (యోహాను 5:19-20). ఎందుచేత? ఆయన ఏమై యుండి యున్నాడో దానిపై ఆయన ఆధారపడియున్నాడు. ఆయన వాక్యమైయున్నాడని

ఎరిగి ఆధారపడి యున్నాడు. మరియు ఆయనను వాక్యముగా చేసిన దేవుని యందు ఆయన విశ్వాసమును కలిగియున్నాడు. ఆయన దేవుడైయున్నాడు, వాక్యము అది ఆయన లో యుండెను, అది ఆయనకు విశ్వాసమును ఇస్తుంది. కారణము ఆయన తన స్థానమును గ్రహించియున్నాడు. ఆయన వాక్యమై యున్నాడని ఆయన ఎరిగి యుండెను. ఏలయనగా వాక్యము చెప్పింది, ఆయన వాక్యమై యున్నాడని (లూకా 24:25-27) ఇక్కడ ప్రతి లేఖనము ఆయన ఏమైయుంటాడని లేఖనము చెప్పియున్నదో, ఆయన ఖచ్చితముగా అదే యై యున్నాడు. ఆయన ఏమైయున్నాడో ఆయన ఎరిగియుండెను. అందుచేత, దేవుడు ఆయనను దేనికొరకు చేసియున్నాడో , దానిపై ఆయన ఆధారపడి యుండెను. మరియు ఆయన దానిని చేసియున్నట్లయితే, దేవుడు ఎందుకొరకు మనలను విశ్వాసులుగా చేసి యున్నాడో దానిపై మనము ఆధారపడలేమా? "నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును" (మార్కు 16:17-18). ఆయన ఏమై ఉన్నాడో దాని యందు ఆయన విశ్వాసమును కలిగియుండెను . మరియు నీవు ఒక విశ్వాసివై యున్నట్లయితే, నీవు ఏమైయున్నవో, దాని యందు నీవు విశ్వాసమును కలిగియున్నావు. దేవుని యందు నీవు విశ్వాసమును కలిగి యున్నట్లయితే , ఇక్కడ బైబిల్ చెప్పియున్నది. మన హృదయములు నేరారోపణ చేసినట్లయితే మనము విశ్వాసమును కలిగి యుండలేము ; మన హృదయములు మనలను దోషారోపణ చేయక పోయినట్లయితే, అప్పుడు మనము విశ్వాసమును కలిగియుంటాము. దేవుని యందు మనము నమ్మకమును కలిగియున్నాము . (1యోహాను 3:19-22).

అయితే నీవు తప్పు కార్యములను చేస్తున్నంత కాలము, నీవు దేవునియందు నమ్మకమును కలిగియుండలేవు: కాబట్టి నీవు తప్పుగా యున్నావని నీ యంతట నీవు ఎరుగుదువు . నీవు తప్పు అయి యున్నావని నీ యంతట నీవుగా నిన్ను నీవు ఒక పాపిగా వెనుకన యుంచుకొంటావు. కాని నీ హృదయము నీ పై నేరారోపణ చేయనప్పుడు , నీవు ఒక విశ్వాసివై యున్నవని నీవు ఎరుగుదువు . నీకు మరియు దేవునికి మధ్య అక్కడ ఏమియూ లేదు, మరియు నీకు ఇష్టమైనది. నీవు అడుగగలవుఅది నీకు అనుగ్రహించ బడుతుంది . ఏలయనగా ఆ శిష్యులకు ఇవ్వబడి యున్నట్లుగా అది నీకు ఇవ్వబడిన వాక్యమై యున్నది (యోహాను 14:13)

ఇప్పుడు నీవు చేయవలసిన ఒకే కార్యమేమనగా, నీవు ఏమై యున్నావో దానియందు విశ్వాసముంచుము. నీవు ఏమై యున్నావని వాక్యము చెపుతుందో, దానిలో విశ్వాసమును కలిగియుండుము (1 యోహాను 3:14,) 1యోహాను 5:18-20; మత్తయి 5:43-48, గలతి 4:6, రోమా 8:16-17) దేవుని యొక్క వాక్యము ఆయన ఏమైయున్నాడని వాక్యము చెప్పియున్నదో, దాని యందు యేసు విశ్వాసమును కలిగియుండెను, అది నన్ను గూర్చి వ్రాయబడింది . దావీదు కీర్తనలలో చెప్పలేదా ? మరియు ప్రవక్తలు,వారందరూ ఆయనను గూర్చి చెప్పియుండలేదా? "పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారమును నేనే" (యోహాను 6:48-51) ఆమెన్, ఏదేను తోటనుండి నేను జీవ వృక్షమునై యున్నాను (ఆది 3:24) ఇవన్నియూ "నేనే అయ్యి యున్నాను, నేను నేనే యై యున్నాను". పరిపూర్ణమైన విశ్వాసముతో

ఆయన అభిషేకించబడిన మెస్సయా అయ్యి యున్నాడని ఆయన ఎరిగి యుండెను . అదే మనగా దేవుని యొక్క ఆత్మ ఆయన మీద యున్నది. (లూకా 14:14-221, యెషయా 61:1-3, యోహాను 1:41, యోహాను 4:25) ఆయన అన్నాడు, "ఇప్పుడు, నేను నాకై నేను ఏమియు చేయజాలను, కాని అది దేవుని యందలి నా విశ్వాసము". మరియు దేవుడు ఆయనలో యున్నాడు. ప్రత్యక్ష పర్చబడుతుంది, కారణము నీవు ఒక విశ్వాసివై యున్నావు. చూడు? ఒక విశ్వాసి దేవుని అందలి విశ్వాసమై యున్నాడు కారణము వాక్యము . ఆయనలో అదే నిన్ను కదిలిస్తుంది.

మీ కది ఇష్టమేనా? విశ్వాసమనగా నిజముగా ఏమిటో, దాని మీద నాకు ఉపదేశము ఇష్టము, ఆయన ఎవరైయున్నాడో ఎరిగిన వాడై, ఏవిధమైన సందేహపు ఛాయ లేకుండా, ఆయన దేవుని కుమారుడని ఎరిగియుండెను. ఆయన దానిని ఎరిగియుండెను. ఏలయనగా వాక్యము గుర్తించబడింది. ఆయన ఎవరై యున్నారో దేవుని యొక్క వాక్యము గుర్తించియున్నది. (యెషయ 7:14, యెషయ 9:6-7) ఆయన అన్నాడు, "నేను నా తండ్రి క్రియలు చేయని యెడల, నన్ను నమ్మవద్దు, కాని నేను నా తండ్రి క్రియలు చేసినట్లయితే, అప్పుడు ఆ క్రియలను నమ్మడి, కారణము అవి ప్రత్యక్ష పరచబడిన వాగ్దాన వాక్యమై యున్నది". (జెకర్యా 9:9-10), లూకా 19:29-38) కీర్తనలు 119:26) ఓ, ఒక్క క్షణము నీవు దానిని బట్టి మేల్కొన గలిగినట్లయితే నీవు చూడు, ఆయన ఎవరైయుండెనో, వాక్యము దానికై అది ఆయనను గుర్తించింది ఆయన అన్నాడు. "నాలో పాపమున్నదని మీలో ఎవడు నిరూపిస్తాడు? " మరొక మాటలో, "మెస్సియా తప్పక ఎలా యుంటాడో, ఖచ్చితముగా నా జీవితము నెరవేర్చలేదని ఎవడు నిరూపిస్తాడు ?" ఎవరూ, ఏమియు చెప్పలేక పోయారు, ఏలయనగా ఆయన మెస్సియా అయ్యి యున్నాడు. అప్పుడు ఆయన "ఏది చెప్పినను నెరవేరుతుందని, నమ్ముటకు ఆయన విశ్వాసమును కలిగియుండెను.

ఏలయనగా వాక్యము గుర్తించబడినది. తన్ను తాను గుర్తించినది, ఆయన ఏమై యున్నాడో, మరియు అదే వాక్యము మనలను గుర్తించియున్నది. చూడండి? ఒకడు నన్ను ప్రేమించిన యెడల, అతడు నా ఆజ్ఞలను పాటించును. మరియు అతడు నన్ను ప్రేమించియున్నానని చెప్పిన యెడల, అతడు నా ఆజ్ఞలను పాటించని యెడల (వాటన్నిటిని ) వాడు ఒక అబద్ధికుడు, అతనిలో సత్యము లేదు (యోహాను 14:21) యోహాను 2:3-6). నీవంటావు, "బాగుంది, నేను అంతా నమ్మను ...." మంచిది, అప్పుడు, నీవు కేవలము ఒక అవిశ్వాసివి ; అంత మట్టుకే, బైబిల్ ఆ రీతిగా చెప్పినట్లయితే, అది దానిని యదార్ధముగా చేస్తుంది.

అది శాశ్వతముగా పరిష్కరించబడింది. బైబిల్ ఏమి చెప్పింది, అది సత్యమై యున్నది. ఇప్పుడు చూడండి, ఆయన ఎవరైయుండెనో ఆయన ఎరిగి ఉండెను, అందుచే ఆయన విశ్వాసమును కలిగియుండెను. ఆయన ఏమై యున్నాడో దానిని ఎరిగినపుడు, విశ్వాసము ఉత్పత్తి చేయబడవచ్చును. ఇప్పుడు మీరు నా యందును, నా మాటలు మీ యందును నిలిచి యున్న యెడల". అప్పుడు నీవు ఎవరివో నీవు ఎరిగి యున్నావు. అప్పుడు మీకు ఏది ఇష్టమో అడుగుడి. అది మీకు అనుగ్రహించబడును (యోహాను 15:7).

యేసు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగియుండెను. ఆయన దానిని కలిగి యుండెను. అది వచ్చియున్నది. కారణమేమనగా, ఆయన వాక్యమై యుండెను. మరియు నీవు వాక్యముగా మారతావు. నీవు వాక్యమును స్వీకరించియుండగా, నీవు వాక్యముగా మారతావు. "మీరు నా యందును , నా వాక్యము మీ యందును నిలిచి యున్నట్లయితే, నా మాటలు (అదే ఈ మాట ) మీ యందును నిలిచి యున్న యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి , అప్పుడు అది మీకు అనుగ్రహించబడును". చూశారా ? నీవు ఈ కొండతో మాట్లాడినట్టుయితే, "ఇక్కడ నుండి కదిలిపొమ్ము". అన్నట్లయితే సందేహము లేకుండా, నీవు చెప్పిన దాని యందు నమ్మకముంచినట్లయితే, నీవు చెప్పిన దానిని పొందుతావు. మీరు ప్రార్థన చేయునపుడు, మీరు అడిగియున్నది పొంది యున్నామని నమ్మడి, అప్పుడు మీకు అది అనుగ్రహించబడును; నీవు దానిని పొందుతావు". కాలము, స్థలము, ఏదియు ఎన్నడూ దానిని మార్చలేదు . అది జరిగి యున్నదని నీకు తెలుసు. అది ఇది వరకే సంబవించియున్నది.

ఇప్పుడు, గమనించండి, ఇప్పుడు ఆయన మనతో చెప్పాడు, "మీరు నా యందును, నా మాటలు మీ యందును నిలిచియున్నయెడల, మీకు ఇష్టమైన దానిని అడుగుడి, అది మీకు జరుగును". అప్పుడు ఒక విశ్వాసిగా లేఖనములో నీ స్థానమును గుర్థించుము (1 థెస్స 1:4-6). చూడండి? ఆయన తన స్థానమును గుర్తించినట్లుగా, నీవును నీ స్థానమును గుర్తించవలెను.

కాని ఏ ఒక్కరూ ఎరుగని ప్రపంచములో యేసు జీవించాడు; ఆయన ఒక వింత వ్యక్తియై యున్నాడు. పరిపూర్ణమయిన విశ్వాసపు ప్రపంచములో పరిపూర్ణమయిన దేవుని లో యేసు నివసించాడు. ఆయన దానిలోనే యున్నాడు. ఒక పరిపూర్ణమయిన విశ్వాసముతో యున్న క్రైస్తవునిగా మనము నివసించినట్లయితే, అదే మనము అయ్యి యున్నాము. మనము ప్రపంచమునకు ఒక మర్మముగా యుంటాము, ప్రజలు నిన్ను గ్రహించలేదు. నీవు ఆత్మలో నడుస్తావు (గలతి 5:16-18) ఆత్మ ఏమని చెపుతుందో దానినే నీవు చేస్తావు. దేనిని అది అడ్డగిస్తుందో దానిని నీవు చేయవు, అప్పుడు ప్రజలు ఈ విధముగా చెప్పుట ఆరంభిస్తారు ...... మరియు నీవు వారికి ఒక మర్మమైన వ్యక్తిగా యుంటావు.

విశ్వాసులందరికి అది ఆ మార్గములో నే యున్నది; వారు మర్మమైయున్నారు. ప్రజలు దానిని గ్రహించలేరు. కారణమేమనగా వారికై వారు ఒక ప్రపంచములో జీవిస్తారు. ఎవ్వరునూ తాకలేని ప్రంపచములో యేసు జీవించాడు. శిష్యులు ఆయనను అర్థము చేసికొనలేక పోయారు. కారణము వారు వారికై యున్న ప్రపంచములో జీవించారు. ఆయన వారితో మాట్లాడినపుడు, వారు ఇలా అన్నారు. వారన్నారు. "ఎందుకు, నీవు ఉపమానరీతిగా మాట్లాడుచున్నావు (మత్తయి 13:10-17) ఇది మాకు అర్థమగుట లేదు. ఇది ఎలా సాధ్యము? " చూడండి, ఆయన నివశించిన ప్రపంచములో వారు లేరు. చుడండి, వారు ఆయనను అర్థము చేసికొనలేక పోయారు; ఎవరును ఆయనను అర్థము చేసికొనలేకపోయారు .

కాబట్టి ఒక మనిషి విశ్వాసము ద్వారా జీవిస్తున్నప్పుడు, మరియు విశ్వాసము ద్వారా నడుస్తున్నప్పుడు (హెబ్రీ 11:1) అతడు పూర్తి ప్రపంచము నుండి వేరు చేయబడినవాడై, వధువుగా మారి క్రీస్తులో ఒక నూతన సృష్టిగా మారతాడు. (2 కొరింధీ 5:17) అక్కడ, ఇప్పుడు నీవు ఎత్తబడు స్థితిలోనికి వెళ్లుచున్నావు. దాని భావము అది మనలో ప్రతి ఒక్కరికైయున్నది. కేవలము సంఘకాపరి కాదు. పెద్దలు, ధర్మకర్తలు కూడా దాని భావము సంఘమునకు కూడా, ప్రతి వ్యక్తి వ్యక్తిగతముగా దేవునితో ఒక ప్రపంచములో నడుస్తాడు. నీవు ఆయన రాజ్యములోనికి, బాప్తిస్మము పొంది యున్నావు (1 కొరింధీ 12:13).

అక్కడ ఎవరునూ లేరు, నీవు మరియు దేవుడు తప్ప, చూడండి? ఆయన నీకు ఆజ్ఞలను జారీ చేస్తాడు, మరియు నీవు వాటిని పాటిస్తావు. ఆయన ఏమి చెప్పినప్పటికి, అక్కడ నీకు ఏ సందేహపు ఛాయ లేదు. నీవు తిన్నగా ముందుకు నడుస్తావు . ప్రభువు ఒక దానిని నీకు చెప్పినట్లయితే, దానికి వ్యతిరేఖముగా ప్రపంచములో ఎవ్వరూ నీతో మాట్లాడలేరు. నీవు తిన్నగా ముందుకు సాగిపోతావు. ఇప్పుడు నీవు పరిపూర్ణమైన విశ్వాసములోనికి వస్తున్నావు. ఆ విశ్వాసము ఎన్నడూ తప్పి పోదు అవును తన పరిపూర్ణమైన విశ్వాసముతో ఆయన వారికి ఒక మర్మముగా యున్నాడు; కాబట్టి ఇప్పుడును పరిపూర్ణ విశ్వాసము కలిగిన వారితో అది అలాగునే యున్నది. వారు ఇతరులకు ఒక మర్మముగా యున్నారు.

ఇప్పుడు గమనించండి. పరిపూర్ణమైన విశ్వాసము అన్ని పరిస్థితులను సంపూర్ణముగా నియంత్రించును. పరిపూర్ణమైన విశ్వాసము అన్ని పరిస్థితులను నియంత్రించును. అది ఏమైయున్నప్పటికీ లెక్క కాదు. అది దానిని ఏలుతుంది. ఇప్పుడు, కొంచెము గమనించుడి, నీవు ఏదైనా నమ్మినప్పుడు, నీవు ఏదైనా చేసినపుడు, నీవు ఏమి చేయుచున్నావో దానియందు విశ్వాసమును కలిగియున్నావు. పరిస్థితులు ఏమై యున్నప్పటికీని లెక్క కాదు. అది దానితో చేయునది ఒక్కటియు లేదు. చూడండి, అది దాని పరిస్థితులను ఏలుతుంది. అది ఒక గదిలో రోగముతో బాధపడుతున్న నిర్ణీత మైన కార్యము సంభవించబోవుచున్నదని ప్రభువు నీకు బయలు పర్చాడు. నీవు కేవలము దానిని మాట్లాడి ముందుకు సాగిపోతావు.

ఏవిధమైన ప్రశ్నలు అడుగవు. అది ఇది వరకే సమాప్తమై యున్నది. సరిగ్గా ముందుకు వెళ్లుచూ యుండుము. చూడండి? అది అన్ని పరిస్థితులను ఏలుతుంది." బాగుంది, నీవు దీనిని చేసినట్లయితే, పలానా - పలానాది చేయబోవు చున్నదిచూడు, అది ఇది వరకే దానిని ఏలియున్నది. చూడండి? దేవుడు దానిని పరిష్కరించునని విశ్వాసము నమ్ముతుంది. "ఆయన ఎలా దానిని చేయబోవుచున్నాడో నాకు తెలియదు. అయితే ఆయన దానిని ఎలాగైనా చేస్తాడు." చూడండి? అది అన్ని పరిస్థితులను ఏలుతుంది. విశ్వాసము మరియు ప్రేమ బంధువులై యున్నారు, కారణమేమనగా నీవు ప్రేమను కలిగి యుండకుండా విశ్వాసమును కలిగి యుండలేవు. కారణమేమనగా ప్రేమ స్వరూపి యై యున్న దేవుని యందే నీవు విశ్వాసమును కలిగి యున్నావు. విశ్వాసము మరియు ప్రేమ కలిసి పని చేస్తాయి (గలతి 5:6)

నేను ఏమీలేని వాడనుగా యున్నప్పుడు, అయన నన్ను పట్టుకొన్నాడు. నేను ఇంకనూ వట్టివాడను. అయినను నేను ఆయన చేతులలో యున్నాను. చూడండి? ఆయన నన్ను పట్టుకొన్నాడు. నేను ప్రేమించబడని వాడనుగా యున్నప్పుడు, ఆయన నన్ను ప్రేమించాడు, అయితే ఆయన నన్ను మార్చియున్నాడు.

సరిగ్గా ఆ నల్లజాతి సహోదరీ, తన సాక్ష్యమిచ్చునప్పుడు చెప్పినట్లుగా, ఆమె అన్నది. "నేను తప్పక ఏమై యుండాలో అది కాదు, నేను ఏమై యుండగోరుచున్నవో, అది కాదు, మరియు నేను ఎల్లప్పుడూ యుండు దాననుగా కాదు". ఆమె ఎక్కడ నుండి వచ్చియున్నదని, ఏదో సంబవించియున్నదని ఆమె ఎరిగియుండెను. అది ఆ విధానంలోనే యున్నది. నేను ఆయన నుండి ఒక పరవాసిగా యున్నప్పుడు, ఆయన నన్ను తీసుకొనుటకు, నన్ను లేవనెత్తు ఆయన క్రిందకు వంగు వరకు ఆయన నన్ను ఎంతో ప్రేమించాడు. అదేమనగా ఆయన నన్ను వేడుకొనగోరుచున్నాడని నాకు నమ్మకమును ఇచ్చెను. ఆయన దానిని చేయుటలో ఒక ఉద్దేశ్యమును కలిగియున్నారు. ఆయన నాలో ఏదో చూసియున్నాడు. ఆయన నీలోఏదో చూసియున్నాడు. నిన్ను రక్షించుటకు ఆయనకు ఒక కారణమున్నది. ఈ రోజున రక్షించబడని, ప్రజలవైపు చూడండి. నీ ప్రక్కనే యున్న లక్షల మందిని చూడు. కానీ ఆయన నిన్ను తీసుకొనియున్నాడు. ఆమెన్, ఏ ఒక్కరూ నీ స్థానమును తీసుకొనలేరు. ఆమెన్. నీవు దేవుని ఏర్పాటులో యున్నావు. ఎవరునూ దానిని చేయలేదు. అది నీ పట్ల ఆయన ప్రేమైయున్నది. అలాగైతే నీ ప్రేమ తిరిగి ఆయనను అందుకొనదా? మరియు అక్కడ ఒక ప్రేమ కార్యము ఉంటుంది. పరిస్థితి ఏమైనప్పటికీ లెక్క కాదు, దాని పరిస్థితులు విశ్వాసమును సృజించునటువంటి ప్రేమ ద్వారా దాని పరిస్థితులు పాలించబడతాయి. అదేమనగా దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. మరియు దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. మీరు ఒకరిని ఒకరు ప్రేమిస్తారు. మరియు విశ్వాసమును తెస్తుంది. మంచిది అప్పుడు అది ఏమై యుంటుంది. దేవుడు ఖచ్చితముగా అది ఏమై యుంటుందని వాగ్దానము చేసాడో అది దానిని బయటకు తేకుండా ఉంచలేదు. (1)

ఇప్పుడు, సహోదరీ మరియు సహోదరులారా మిమ్మును ఒక్కటి అడుగగోరుచున్నాను. అప్పుడు దేవుని యొక్క ఆత్మ ద్వారా మనము తిరిగి జన్మించిన వారమై యున్నట్లయితే ..... దేవుడు చిన్న బలహీనమైన భాగములను మరియు పెద్ద బలమైన భాగములను కలిగియుండడు. ఆయన మొత్తమునకు దేవుడై యున్నాడు ! నీవు తగినంతగా దేవుని నీలో కలిగియున్నట్లయితే చివరకు అది సరిగ్గా కేవలము ఒక ఛాయగా ఉంటుంది; ఒక క్రొత్త భూమిని తయారుచేయుటకు చాలినంత శక్తియై యున్నది. ఒక క్రొత్త క్రమము ఒక క్రొత్త చంద్రుని తయారు చేయుటకు అది చాలినంత శక్తి అయ్యి యున్నది అది దేవుడై యున్నాడు, మరియు అది బలమైనది. మరియు తిన్నగా ఇప్పుడే ప్రతి ఒక విశ్వాసికి ఇక్కడ నిత్య జీవము ఉన్నది. అది నీలో ఉన్న దేవుని ఆత్మయై యున్నది. మృతులను లేపుటకు రోగులను స్వస్థపర్చుటకు, కష్య లను వాటి క్రమములో యుంచుటకు అది చాలినంత శక్తి యై యున్నది. అది ఒక నియమము

ద్వారా నియంత్రణ చేయబడుతుంది. ఆ ఆత్మ నీలో యున్నది. మీరు దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు యున్నారు. అదే ఆత్మను నీవు నీలో కలిగియున్నావు. అదే తీర్పు దినమున నిన్ను పైకి లేపుతుంది. దానికి అక్కడ నియమము యుండక పోయినట్లయితే దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు వెళ్లి దానిలో ప్రత్యేకముగా జీవించుటకు ఒక సొంత ప్రపంచమును వారి కొరకు సృష్టించుతారు. దానిని చేయుటకు నీలో శక్తి యున్నది (లూకా 24:48-49 , అపో. 1:8).

నీవు నీలో దేవుని శక్తి యొక్క ఒక నీడను కలిగియున్నట్లయితే, నీవు దానిని చేయుటకు శక్తిని కలిగియున్నావు. దేవుడు సర్వశక్తి గలవాడు . నా భావమును చూడండి? నీలో యున్న ఆ శక్తి దానిని తయారు చేస్తుంది.... నీవు ఒక ప్రపంచమును ఉనికిలోనికి పలికి మరియు వెళ్లి దానిలో జీవించవచ్చును. ఇప్పుడు అదే శక్తి సంఘములో యున్నది. (2వ కొరింది 4:7-11) అయితే అది ఒక నియమము ఒక నియమముల పట్టీని పాటించుట కాదు. అది ఒక విశ్వాస నియమము అయ్యి యున్నది. యేసు అన్నాడు "నమ్మ వారికి సమస్తమును సాధ్యమే" నీవు నమ్మగలిగినట్లయితే నీ ఆత్మ దేని నయితే నమ్ముటకు దేవుడు నడిపించాడో అది నీదై యున్నది.

ఎంత విశ్వాసము విడుదల చేయబడుతుందో అంత శక్తిని నీవు కలిగియుండ గలవు. కారణమేమనగా నీలో నివసించు చున్న శక్తి భూమిని ఆకాశములను తయారు చేయగలదు. దేవుడు నీలో జీవించును, మరియు మీరు దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెలు అయ్యి యున్నారు. ఆమెన్ , అక్కడే నీవు యున్నావు. అయితే అది నీ విశ్వస్వమై యున్నది. యేసు అన్నాడు "నీ విశ్వాసము ప్రకారము జరుగును గాక. నీవు నమ్మగలిగి నట్లయితే, సమస్తమూ సాధ్యమే. నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను. కదిలి పొమ్మని "నీవు ఈ కొండతో చెప్పి నట్లయితే మరియు సందేహించకుండా నీవు చెప్పినది జరుగునని నమ్మినట్లయితే....... ".

దానిని నమ్ముము! నీవు తప్పక దానిని నమ్మవలెను. ఈ రోజున మనకు అవసరమైనది. ఏమనగా, ఎక్కువ శక్తి కొరకు ప్రార్థన చేయుట కాదు. ఒక క్రొత్త భూమిని తయారుచేయుటకు నీవు తగినంత శక్తిని కలిగియున్నావు (ఎఫెసీ 3:20-21) నీకు అవసరమైనదేమనగా శక్తిని వాడే విశ్వాసమే. ఆ జీవితమును నియంత్రణ చేయునదే నీకు అవసరమైయున్నది (2) ఒక వదరు బోతుగా యుండుట కాదు. నీ కోపమును ఎలా నియంత్రణ చేయాలి. ఎవరైనా నీ గూర్చి వ్యతిరేఖంగా మాట్లాడినపుడు ప్రతి సారి రెచ్చిపోవుట కాదు . (2పేతురు 1:3-11)

దీర్ఘ శాంతము, రౌద్రముగా నీతో మాట్లాడినపుడు, ఎలా దయగా జవాబు చెప్పాలి. ఎవరో అన్నారు, "ఇక్కడయున్న పరిశుద్ధ గుంట్రాళ్ళు మీరే" ఇప్పుడు పైకి ఎగిరి నీ చేతులు - మడవవద్దు , చూడు? అది కాదు, కాని దైవిక ప్రేమతో మాట్లాడుము. దీర్ఘశాంతము, దయాళుత్వము ఆ విధానంలోనే నీవు ఉండగోరుచున్నావు. నీవు వేధించబడినపుడు, తిరిగి వేదించవద్దు. ఆయనే నీ యొక్క మాదిరిగా యుండనిమ్ము ఓ , అయ్యో కుర్రవాడా మనలో అనేక మంది

దానిని ప్రారంభించుటకు ముందే పడిపోవుచున్నారు, మనము పడిపోవుట లేదా? చూడండి ? అలాగయితే ఆయన ఇది వరకు చేసిన అద్భుతములు, సూచక క్రియలు, సంఘములో ఎందుకు చేయుట లేదని మనము ఆశర్యపడుచున్నాము. (3) అటువంటి దైవ భక్తి గల జీవితమును జీవించుము, అదేమనగా నీవు దేవుని ఏదయినా అడిగినపుడు నీవు ఎరిగి యుందువు.

దానిని గూర్చి మనము నమ్మకమును కలిగి యున్నాము మనకు తెలుసు, ఆయన ఆజ్ఞలను మనము పాటించినట్లయితే మన నుండి ఏ మంచి దానిని ఆయన బిగబట్టడు, మనము ఆయనతో నడిచినట్లయితే దేవుడు మనతో నడుచుచున్నాడు(2)

ఇది మూడవ ఈడ్పులోనికి వచ్చుచున్నది! నేను దానిని నమ్ము చున్నాను. నేను ఒక దాని కొరకు పని చేయుచున్నాను. ఈ విశ్వాసపు బలమును తీసుకొని మరలా ప్రాంభించుటకు వెనుకకు వెళ్ళుతావు. మునుపు ఎన్నడు లేని విధముగా నీ విశ్వాసము ఆ స్థాయికి చేరుట నీవు గమనిస్తావు. ఒక విశ్వాసము కాదు, కాని ఒక పరిపూర్ణ విశ్వాసము, ఇక్కడ పైకి నిర్మిచబడింది మరియు పరిపూర్ణమైన మాట ద్వారా, అది రెడంచుల ఖడ్గము కంటే వాడిగా నుండి, హృదయము యొక్క తలంపులను వివేచించు చున్నది (హెబ్రీ 4:12-113) ఏమిటీ ? ఇప్పుడు మనము పరిపూర్ణతలోనికి వస్తున్నాము. కారణమేమనగా ప్రజలు ఎత్తబడుటలోనికి వచ్చుట కొరకు దీనిలోనికి రావలసి యున్నది. అదే దానిని తిన్నగా ఇప్పుడు పట్టుకొని యున్నది. పరిపూర్ణమైన ఎత్తబడు విశ్వాసములోనికి వచ్చుట కొరకు అది కనిపెట్టు చున్నది. నేను దాని కొరకు ఎదురు చూస్తున్నాను. దాని భావము అది ఎంతో క్రిందకు నన్ను కదిలించి వేయుచున్నది. నీకు దాని భావము ఎంతో అయ్యి యున్నది. కానీ దేవుని కృపను బట్టి మనము దానిని ఏకముగా చేయగలము . ఆమెన్ (1)

**REFERENCE:**

**(1) Perfect Faith” par. 39,26, 19-20, 51-77, 93-94, 112-114, 123-134, 184**
**(2) “Ever present Water” (61-0723M), Par.147, 150-153, 160**
**(3) “Stature of A perfect Man”, Pg.33**

**Spirtual Building:- Stone No.189 from the Revealed Word of this hour, com-piled by: Gerd Rodewald. Friendenstr. 69, D-75328 Schomberg, Germany, w.w.w. biblebelivers.de.,**

**There’s Coming one with a message that’s straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro Branham in conduct-order-Doctrine)pg no;724.**

**TRANSLATED BY ;DANIEL KATTUPALLI PASTOR**

**KUNTAMUKKALA**

**ANDHRA PRADESH,INDIA.**